క్లుప్తంగా

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

బూదవాడ(జగ్గయ్యపేట): స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే ఉచిత కుట్టు శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకుడు, పారిశ్రామికవేత్త మట్టా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో 25 మందికి ఉచితంగా కుట్టు మిషన్‌లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతాప్ రెడ్డి కుట్టు మిషన్లు అందించడం అభినందనీయమన్నారు. మహిళాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని పేర్కొన్నారు. అదే విధంగా నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా 600 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రామిశెట్టి భద్రాచలం, రామారావు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు



జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఐదు కుటుంబాలు, పేట మండలంలోని చిల్లకల్లు గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి మంగళవారం ఎమ్మెల్యే ఉదయభాను సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఉదయభాను, పార్టీ నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో గుంజ నరసింహారావు, యామర్తి సైదులు, పీ వెంకటనాగరాజు, కే ప్రభాకర్, తోట సురేష్, మక్కెళ్ల రాంబాబు, రాగమల రామారావు తదితరులు ఉన్నారు.

పరిశ్రమలను ప్రోత్సహించాలి

గౌరవరం(జగ్గయ్యపేట): ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిశ్రమలను ప్రజలు, నిరుద్యోగులు ప్రోత్సహించాలని నందిగామ ఆర్డీఓ రవీంద్ర రావు పేర్కొన్నారు. గ్రామ పరిధిలోని కొంగర మల్లయ్య గట్టు భీమవరం సమీపంలో వేదాద్రి ఎన్విరోటెక్ ఫౌండేషన్ కర్మాగారం ఏర్పాటుకు మంగళవారం పర్యావరణ అనుమతికి ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 2.4 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో సామూహిక వ్యర్థ జలముల శుద్ధి కేంద్రం స్థాపించాలనే ప్రతిపాదనతో ఎన్విరోటెక్ ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలోని 34 ఫార్మా కర్మాగారాల నుంచి వ్యర్థాలను యాజమాన్యం సేకరిస్తుందని చెప్పారు. రూ. 150 కోట్లతో కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అనంతరం పలువురు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, గ్రామస్తులు తమ అభిప్రాయాలను తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పొల్యూషన్ బోర్డు ఈఈ శ్రీనివాసరావు, తహసీల్దార్ శేషగిరి, డీటీ నాగరాజు, గ్రామ పెద్దలు బాలసైదా, సాంబశివరావు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి మృతికి నిరసనగా ర్యాలీ

పెనుగంచిప్రోలు: గీతాంజలి మృతికి నిరసనగా మంగళవారం గ్రామంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన వారు ఆమెపై సోషల్ మీడియాలో అసభ్యంగా ట్రోల్ చేయడంతో పాటు, సెల్‌కు మెసేజ్‌లు పెట్టి మానసికంగా క్షోభకు గురి కావడంతో ఆత్మహత్య చేసుకుందన్నారు. నిందితులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మకుమారి, ఎంపీపీ గాంధీ, పార్టీ మండలాధ్యక్షుడు భాస్కరరావు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేటలోని పార్టీ కార్యాలయం వద్ద సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గీతాంజలికి కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. తెనాలి మహిళ గీతాంజలిని వేధించి ఆమె ఆత్మహత్యకు కారకులైన టీడీపీ, జనసేన కార్యకర్తలను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిగామ టౌన్: గీతాంజలి ఆత్మహత్యను నిరసిస్తూ వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా వారియర్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ చేశారు. గాంధీ సెంటరులో ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా వారియర్స్ జమలయ్య, వేల్పుల జైహింద్, గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

వేములపల్లి(కంచికచర్ల): మండలంలోని వేములపల్లి గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ. 6 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే జగన్‌మోహనరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన పనులన్నీ చేయడం జరుగుతుందన్నారు. సర్పంచి ఉయ్యూరు అనుమాయమ్మ, సొసైటీ అధ్యక్షుడు కోదాటి రామకృష్ణ, నాయకులు నర్సిరెడ్డి, రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

కేక్ కట్ చేసి, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన నేతలు



నందిగామ వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశలు, ఆకాంక్షల కోసం ఆవిర్భవించిన పార్టీ అని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కరితో ప్రారంభమైన వైఎస్సార్ సీపీ నేడు అధికారంలోకి వచ్చి ప్రజాసంక్షేమ పాలన అందిస్తోందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో సైతం పార్టీ పతాకాన్ని రెపరెపలాడించాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకే 2011లో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీని స్థాపించారని పేర్కొన్నారు. పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వ్యవసాయాభివృద్ధి సంస్థ, షేక్ కార్పొరేషన డైరెక్టర్లు మంగుసూరు కొండారెడ్డి, షహనాజ్ బేగం, ఇన్‌చార్జ్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఓర్సు లక్ష్మీ, వైస్‌చైర్మన్ పీ కిరణ్, ఏఎంసీ చైర్మన్ మహ్మద్‌మస్తాన్, ఇన్‌చార్జ్ ఎంపీపీ ఆకుల రంగ, నాయకులు సీ చైతన్యకుమార్, బండారు వెంకట్రావ్, షేక్ యాకుబ్‌అలీ, షేక్ కరీముల్లా, సూరె రామారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చరిత్రను తిరగ రాసిన పార్టీ..

జగ్గయ్యపేట అర్బన్: సంక్షేమ పథకాల అమలులో చరిత్రను తిరగరాసిన పార్టీ వైఎస్సార్ సీపీ అని పార్టీ యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ అన్నారు. పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను గృహం నుంచి ప్రధాన వీధుల్లో బైకులు, కార్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2011 మార్చి 12న ప్రజల కోసం స్థాపించబడిన ఈ పార్టీని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అంకితం చేశారని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, మున్సిపల్ వైస్‌చైర్మన్ ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, ఎస్టీ సెల్ రాష్ట్ర సెక్రటరీ బద్దునాయక్, పట్టణ, మండల యూత్ అధ్యక్షులు భవానీప్రసాద్, బీ సాయి, కౌన్సిలర్ నూకల సాంబ, న్యాయవాది అమృత నాగభూషణం, నాయకులు కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

కంచికచర్ల: మండలంలోని గండేపల్లిలో జరిగిన వైఎస్సార్ సీపీ ఆవిర్భావ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతిలను సర్పంచి బొక్కా రవికుమార్ శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వత్సవాయిలో..

వత్సవాయి: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. వత్సవాయిలో మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా శంకరరావు, సర్పంచ్ భూక్యా సీతమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు దేవమణి, ఎంపీపీ కొలుసు రమాదేవి కేక్ కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అదేవిధంగా పోలంపల్లి, పెంట్యాలవారిగూడెం, వేములనర్వ, కంభంపాడు, మంగొల్లు, భీమవరం, గోపినేనిపాలెం గ్రామాల్లో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

పేదల అభ్యున్నతికి పార్టీ ఆవిర్భావం

కంచికచర్ల: వైఎస్సార్ సీపీ పేదవర్గాల అభ్యున్నతికి, రైతు సంక్షేమం కోసం ఆవిర్భవించిందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. మండలంలోని బత్తినపాడు గ్రామంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం జరిగింది. ముందుగా కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.



జగ్గయ్యపేటలో కేక్‌కట్ చేస్తున్న సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ తదితరులు



బత్తినపాడులో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్, నాయకులు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మహిళలకు 51 నుంచి 53శాతం వరకు రాజకీయ పదవుల్లో కానీ నామినేటెడ్ పదవుల్లో కానీ రిజర్వేషన్లు కల్పించిందని అందుకే మన పార్టీలో మహిళలు అనేక పదవుల్లో ఉన్నారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని అన్నారు. వైస్ ఎంపీపీలు బండి మల్లిఖార్జునరావు, మాధవి, మాజీ సర్పంచి జంగా తిరుమలబేబి, కునికినపాడు సర్పంచి సత్యనారాయణ, వేములపల్లి సొసైటీ అధ్యక్షుడు కోదాటి రామకృష్ణ, నాయకులు రాయల నరసింహారావు, బుడ్డి సత్యనారాయణ, ముత్యాల సుజాత తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం గ్రామంలో..

పెద్దాపురం(వీరులపాడు): మండలంలోని పెద్దాపురం గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. స్థానిక నాయకులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఉప సర్పంచ్ బవిరిశెట్టి లక్ష్మీ, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కంచికచర్ల: కంచికచర్లలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం జరుపుకొన్నారు. పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు వేమా సురేష్‌బాబు, నన్నపనేని నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు పాల్గొని స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్‌లో ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కంచికచర్ల, పరిటాల సర్పంచ్‌లు సునీత, ఆనందజ్యోత్స్న, ఎంపీటీసీ సభ్యులు మధుబాబు, నాగపుష్పలీల, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, నాయకులు కాలవ పెద బాబు, దేవరకొండ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం(వీరులపాడు): మండలంలోని పెద్దాపురం గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలను మంగళవారం నిర్వహించారు. తొలుత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్‌బేగం, సర్పంచ్ శాంతమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదర్శపాలనకు మహిళలు బ్రహ్మారథం

ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

పెనుగంచిప్రోలు: బడుగు బలహీన వర్గాల సంక్షేమ, అభివృద్ధి కోసం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శపాలనకు మహిళా లోకం బ్రహ్మరథం పడుతోందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. మండల కేంద్రం పెనుగంచిప్రోలులో మంగళవారం కోటి రూపాయలతో నిర్మించిన సామినేని ఉదయభాను, విమల పార్క్‌తో పాటు రూ. 43.80 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, బంగారుకాలనీలో రూ. 20 లక్షలతో డ్రెయిన్ నిర్మాణం, రూ. 32 లక్షలతో రెండు అంగన్‌వాడీ భవనాలు, రూ. 20 లక్షలతో తుఫాన్‌కాలనీలో సీసీ రోడ్లు, ఎస్సీకాలనీలో రూ. 26 లక్షలతో ఏర్పాటు చేసిన పైపులైన్, కుళాయి పనులను ఆయన ప్రారంభించారు. జలజీవన్ మిషన్ నిధులు రూ. 2.81 కోట్లతో సంపు, ఓవర్‌హెడ్ ట్యాంక్, పైపులైన్ నిర్మాణ పనులు, గండివాగుపై కోటి రూపాయలతో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే వైఎస్సార్ చేయూత కింద 3,101 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 5.81 కోట్ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రంలో కోటి రూపాయలతో పార్క్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రానున్న ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగే మహాసంగ్రామం అన్నారు. సీఎం జగన్ మరలా అధికారంలోకి వస్తేనే పేదలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. పొరపాటున చంద్రబాబు అధికారంలోకి వస్తే పెత్తందారులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే ప్రథమ సచివాలయంగా పెనుగంచిప్రోలు–2 సచివాలయానికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థను పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌ను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని మహిళలు గట్టిగా నినదించారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, నెడ్‌క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్, ఎంపీపీ మార్కపూడి గాంధీ, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రవికుమార్, కుమారి, శ్రీతిరుపతమ్మవారి ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు మాదల వీరయ్యచౌదరి, ఫౌండేషన్ చైర్‌పర్సన్ సామినేని విమలాభాను, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, తహసీల్దార్ అమ్మాజీ, ఎంపీడీఓ సాయిహర్ష, సీడీపీఓ లక్ష్మీభార్గవి తదితరులు పాల్గొన్నారు.



పార్క్ ప్రారంభిస్తున్న విప్ ఉదయభాను దంపతులు తదితరులు

సీఎం జగన్‌ను ఆశీర్వదించండి

ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు

బత్తినపాడు(కంచికచర్ల): రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ప్రజలంతా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు అన్నారు. మండలంలోని బత్తినపాడు గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మంగళవారం పాల్గొన్నారు. ప్రతీ గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అమ్మ ఒడి, ఆసరా, చేయూత, చేదోడు, రైతుభరోసా, విద్యాకానుక, వసతిదీవెన వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి జంగా సంతోషరావు, మాజీ సర్పంచి తిరుమలబేబి, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, కునికెనపాడు సర్పంచి బండారుపల్లి సత్యనారాయణ, నాయకులు ముత్యాలసుజాత, జంగా రామారావు, బళ్లా రాములు, చింతపల్లి రమేష్, జంగా కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వనిత, వీఆర్వో సుల్తానాబేగం, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలి

కంచికచర్ల: రానున్న ఎన్నికల్లో బూత్ కన్వీనర్లు శక్తివంచన లేకుండా పనిచేసి మరోసారి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వేమా సురేష్‌బాబు అధ్యక్షతన మంగళవారం బూత్ కన్వీనర్లు, సభ్యులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ పేదల బతుకులు మరింత బాగుండాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలని అన్నారు. ఈ ఎన్నికలు పేదల సంక్షేమం, అభివృద్ధిని కోరుకునే జగనన్న పార్టీకి, పెత్తందారులకు కొమ్ముకాసే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకి అని పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు నన్నపనేని నరసింహారావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ మాడుగుల శంకర్, ఎంపీటీసీ సభ్యుడు మాడుగుల మధుబాబు, నాయకులు దేవరకొండ గురవయ్య, నారిశెట్టి శ్రీనివాసరావు, కొఠారు పూర్ణచంద్రరావు, నారిశెట్టి శ్రీనివాసరావు, పాండు, వేమా శివకోటి, పుల్లగూరు సత్యనారాయణ, శివగోపీ నాయక్ పాల్గొన్నారు.



బూత్ కన్వీనర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్

బత్తినపాడులో..

బత్తినపాడు గ్రామంలో మంగళవారం బూత్ కన్వీనర్లతో సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్ పాల్గొని మాట్లాడుతూ సీఎం జగన్ అధికారంలోకి వచ్చేలా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. సర్పంచి జంగా సంతోషరావు, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

కంచికచర్ల: మండలంలోని గండేపల్లిలో ఇటీవల నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ సెంటర్‌ను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ఒక్కో వెల్‌నెస్ సెంటర్ కోసం ప్రభుత్వం రూ. 20.8 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఆ నిధులతో అధునాతనమైన భవనాన్ని నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ క్లినిక్‌లో 12 రకాల వైద్య సేవలందించటంతో పాటు 14 రకాల వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. 60 రకాల మందులతో పాటు 67 రకాల బేసిక్ మెడికల్ ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉంటుందని వివరించారు. సర్పంచి బొక్కా రవికుమార్, ఎంపీటీసీ సభ్యురాలు పిల్లి భాగ్యలక్ష్మీ, సొసైటీ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచి బెల్లంకొండ సుబ్బారావు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



సొసైటీలో క్యాష్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న కేడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ పద్మావతి, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

గండేపల్లి(కంచికచర్ల): సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కేడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని గండేపల్లిలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ కార్యాలయంలో మంగళవారం క్యాష్ కౌంటర్ మరియు స్ట్రాంగ్ రూంను చైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి కేడీసీసీ బ్యాంకు అభివృద్ధి కోసం అవసరమైన నిధులు కేటాయించారని పేర్కొన్నారు. సొసైటీ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరెడ్డి, సర్పంచి బొక్కా రవికుమార్, ఎంపీటీసీ సభ్యులు పిల్లి భాగ్యలక్ష్మీ, వైస్ ఎంపీపీ బండి మల్లిఖార్జునరావు, బ్యాంకు డీజీఎం కే శ్రీనివాసరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్ శ్రీదేవి, కంచికచర్ల బ్రాంచి ఛీఫ్ మేనేజర్ వై గీతా భారతి, మేనేజర్ ఎం మౌళేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు ఇళ్ల పట్టాల పంపిణీ

నందిగామ: కొణతమాత్మకూరు గ్రామంలో అర్హులైన 132 మంది మహిళలకు మంగళవారం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. సర్పంచ్ మేడా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలోనూ ఇళ్లు లేని పేదలకు ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తోందన్నారు. కార్యక్రమంలో పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీఓ సమీక్ష సమావేశం

నందిగామ: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం పలు రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డీఓ రవీంద్రరావు సమీక్ష నిర్వహించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ బూత్‌లు, వసతులకు సంబంధించి చర్చించారు. సమావేశంలో పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వంగవీటి రంగా విగ్రహం ఆవిష్కరణ

కంచికచర్ల: మండలంలోని చెవిటికల్లు గ్రామంలో వంగవీటి మోహన్‌రంగా విగ్రహాన్ని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వంగవీటి మోహన్‌రంగా బతికి ఉన్నంతకాలం నిరుపేదలకు సేవలు చేస్తుండేవాడని ఇళ్లస్థలాల కోసం నిరాహారదీక్ష చేస్తున్న రంగాను చూసి ఓర్వలేక ఆనాటి టీడీపీ ప్రభుత్వం హత్య చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ అరుణకుమార్, సర్పంచి బుడ్డి విజయలక్ష్మీ, వైస్ ఎంపీపీలు వెలగలేటి మాధవి, బండి మల్లికార్జునరావు, మాజీ ఎంపీపీ హరిజగన్నాథరావు, సొసైటీ అధ్యక్షుడు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పక్షోత్సవాలు

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పక్షోత్సవాలను నిర్వహించారు. స్థానిక 23వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఏసీడీపీఓ నాగమణి, సూపర్‌వైజర్ రజనీజ్వాల ఆధ్వర్యంలో ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్(ఈసీసీఈ) గురించి అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఒకటో వార్డులోని మూడో నెంబర్ అంగన్‌వాడీ సెంటర్‌లో బొమ్మ, ఆట ఆధారిత అభ్యసనాన్ని ప్రోత్సహించడానికి కమ్యూనిటీ కేంద్రీకృతమైన ఖేలో ఔర్ డో ఈవెంట్‌ను నిర్వహించి తల్లులకు అవగాహన కల్పించారు.

పోషణ పక్వాడాపై అవగాహన ర్యాలీ

నందిగామ: చిరుధాన్యాల ఆహార పదార్థాలు స్వీకరించడం వల్ల బాలింతలు, గర్భిణీలకు ఎన్నో ప్రయోజనాలున్నాయని ఐసీడీఎస్ సీడీపీఓ భాగ్యరేణుక అన్నారు. పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం పోషణ పక్వాడాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు స్వీకరించడం ఎంతో మంచిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు ఎంతో పౌష్టికమైన ఆహారం అందిస్తోందని ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మీభార్గవి అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈ(ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ ఎడ్యుకేషన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నుంచి ఆరు ఏళ్ల వయసు గల పిల్లల ప్రాముఖ్యత, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి, ఎంఎస్‌కే సరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

బ్లాక్ పబ్లిక్ యూనిట్ ప్రారంభం

వత్సవాయి: వత్సవాయిలో రూ. 50 లక్షలతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ యూనిట్‌ను ఎమ్మెల్యే సామినేని ఉదయభాను మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ యూనిట్‌లో 60 రకాల వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సీతమ్మ, ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవమణి, వైద్యాధికారిణి సుష్మాప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

కన్నెవీడు(వత్సవాయి): రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను తెలిపారు. మంగళవారం గ్రామంలో జెడ్పీ పాఠశాలలో రూ. 39 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద పిల్లలకు మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో నాడు–నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలను మార్చారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చావా దుర్గారాణి, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీ, ఉపసర్పంచ్ విజయారావు తదితరులు పాల్గొన్నారు.

ముండ్లపాడు(పెనుగంచిప్రోలు): ముండ్లపాడు గ్రామంలో మంగళవారం రూ. 40 లక్షలతో పశువుల ఆసుపత్రి, రూ. 40 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంక్, ఎస్సీ కాలనీలో రూ. 1.50 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనతో పాటు రూ. 1.06 కోట్లతో నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రారంభించారు. నెడ్‌క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ రవికుమార్, సర్పంచ్ లావణ్య, వైస్ ఎంపీపీ వాసు, మండలాధ్యక్షుడు భాస్కరరావు పాల్గొన్నారు. అలాగే నవాబుపేట గ్రామంలో ఓటీఎస్ పట్టాలు, రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలు 536 మందికి అందజేశారు. గ్రామ సర్పంచ్ గొర్రెముచ్చు మేరి, సొసైటీ అధ్యక్షుడు రవికుమార్, ఎంపీటీసీ సభ్యురాలు శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు M/s. Shriram Finance Ltd. ... [illegible] ... Ack Due ... [illegible]

... [illegible]

వై. విజయకుమార్, అడ్వకేట్
తేది.12-03-2024

ప్రకటన

నా క్లయింటు M/s. Shriram Finance Ltd. జగ్గయ్యపేట బ్రాంచి ... [illegible] ... Ack Due ... [illegible]

రాయపూడి శ్రీనివాసరావు
Enrolment Number: 1370/1997